ప్రమాదకరంగా మ్యాన్ హోల్

మేడ్చల్, ఆగస్టు 26 (ప్రజాస్వరం) : గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ప్రధాన రహదారి మధ్యలో మ్యాన్ హోల్ ప్రమాద కరంగా మారింది. అయినా అధికారులు తమకేమి పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. మైసమ్మ గూడకు వెళ్లే ప్రధాన రహదారిపై రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా పగిలిన డ్రైనేజీ మ్యాన్ హోల్‌తో ప్రయాణికులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇటీవల రోడ్డు మధ్యలో డ్రైనేజీ మరమ్మతుల కారణంగా మ్యాన్ హోల్‌ను ఓపెన్ చేసిన అధికారులు.. దాన్ని సరి చేయకుండా అలాగే వదిలేశారు. రోడ్డు మధ్యలో ఉన్న మాన్ హోల్ వలన ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. మైసమ్మగూడలో మల్లారెడ్డి యూనివర్సిటీతోపాటు, నరసింహారెడ్డి ఇంజీనీరింగ్ కళాశాలతో ఇతర కళాశాలలో ఉండడం వల్ల విద్యార్థుల రాకపోకలతో ఈ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది. ముఖ్యంగా రాత్రి వేళలో రోడ్డు మధ్యలో ఉన్న మ్యాన్ హోల్ ప్రమాదకరంగా మారింది. నిర్లక్ష్యంగా వదిలేసిన మ్యాన్ హోల్ కు జాగ్రత్తలకు సంబంధించిన ఎలాంటి గుర్తులను అమర్చకపోవడం కూడా అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మాన్ హోల్‌ను మూసివేయాలని స్థానికులు కోరుతున్నారు.

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి

మేడ్చల్, ఆగస్టు 26 (ప్రజాస్వరం) :

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరమని మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు సోమవారం చెక్కు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ పేదలకు చాలా ఉప యోగ పడు తుందన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మేడ్చల్ మున్సిపాల్ బీఆర్ఎస్ బీసీ సెల్ అధ్యక్షుడు మండల రవికు మార్, 2వ వార్డ్ అధ్యక్షుడు మండల ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

రాగం అర్జున్‌కు ఘన సన్మానం



మేడ్చల్, ఆగస్టు 26 (ప్రజాస్వరం) :

బీజేపీ యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియామకమైన రాగం అర్జున్‌కు గిర్మాపూర్ వాసులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రాగం వినోద్ , ఆనంద్, నిరుడి సుజిత్, ఎండి ఇంతియాజ్, ముక్కెర కిరణ్, సిద్దు ,మహేష్, కరుణాకర్ రెడ్డి, కిషోర్, సాయి, శివం, సన్నీ, విశాల్, జస్వంత్ రెడ్డి, విజయ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కేరళ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక ఓనం పండుగ

టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి

మేడ్చల్, ఆగస్టు 26 (ప్రజాస్వరం) :

కేరళ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక ఓనం పండుగ అని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షుడు, టీపీసీసీ సీనియర్ అధికార ప్రతిని ధి సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్ యాదవ్‌లు అన్నారు. నాగారం, దమ్మాయిగూడ మున్సిపల్‌ల పరిధిలో నివసిస్తున్న కేరళ రాష్ట్రం వాసులు ఓనం పండుగ సందర్భంగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఇక్కడి ప్రజలు అందరినీ ఆదరించి అక్కున చేర్చుకుంటారని, కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇక్కడ స్థిరపడిన మళయాళీల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటారన్నారు. మీకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా తమ దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ దమ్మాయిగూడ మున్సిపల్ అధ్యక్షులు ముప్పా రామారావు, ప్రధాన కార్యదర్శి ఏనుగు సంజీవ రెడ్డి, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షు డు శ్రీనివాస్ రెడ్డి, శోభారాణి, సుమేష్, మాజీ సర్పంచ్ పాండాల అనురాధ యాదగిరిగౌడ్, నాయకులు, కా ర్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఉర్సు ఉత్సవాలు

మేడ్చల్, ఆగస్టు 26 (ప్రజాస్వరం) :

మేడ్చల్ మండలంలోని గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలో ఎస్‌కె అక్బర్ పాషా ఆధ్వర్యంలో ఉర్సు వేడుకలను ముస్లింలు ఘనంగా నిర్వహించారు. చిన్న పెద్దలంతా పాల్గొని బాబాకు దట్టిలు కట్టి ప్రార్థనలు నిర్వహించారు. గుల్బర్గా మత పెద్దలు సయపోల సాహెబ్ ముఖ్యతిథిగా పాల్గొన్నారు. ఉప్పల్ నాచారం వారిచే కవత్ భజన కార్యక్రమం నిర్వహించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

వికారాబాద్, ఆగస్ట్ 26 (ప్రజా స్వరం) :

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరమని కాంగ్రెస్ పార్టీ వికారాబాద్ పట్టణ అధ్యక్షుడు అర్ధ సుధా కర్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను తెలంగాణ అసెంబ్లీ స్పీకర్, వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్‌కుమార్ ఆదేశాల మేరకు సోమవారం మున్సిపాలిటీ పరిధి లోని చెందిన చంద్రశేఖర్‌రెడ్డి, కొత్తగడికి చెందిన అస్మా బేగంకు అందజేశారు. కార్యక్రమంలో యువ నాయకుడు శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



వికారాబాద్, ఆగస్టు 26 (ప్రజాస్వరం) :

వికారాబాద్ జిల్లాలోని వికారాబాద్, తాండూరు, కొడంగల్ నియోజకవర్గాల పరిధిలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాండూర్ పట్టణంలోని మల్‌రెడ్డిపల్లి రోడ్డు మార్గంలోగల ద్వారకానగర్‌లో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శ్రీకృష్ణుడికి విశిష్ట సేవాలు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తాండూర్ నియోజక వర్గం యాలాల మండలం ఆర్బిఎల్ ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ బుయ్యని సరళా శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యతిథిగా పాల్గొన్నారు. కన్నయ్య జన్మదినం సందర్భంగా అలంకరణ తో కూడుకున్న ఉయ్యాలలో కృష్ణుడి ప్రతిమను ఉంచి కనులపండువగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఉదయం నుంచి అర్చనలు, అభిషేకాలు, వస్త్రాలంకరణ, ఉన్న వివిధ రకాల పుష్పాలు, తులసీ మాలలతో అందంగా అలంకరించారు. అనంతరం ఆయా కాలనీ వాసులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి పారవశ్యంలో పండగ వాతావరణం ఏర్పాటు చేసుకుని ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.

ఫ్రంట్ లైన్ ది స్కూల్ ఆధ్వర్యంలో...

తాండూరు పట్టణంలోని ఫ్రంట్ లైన్ ది స్కూల్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి సందర్భంగా రంగు రంగుల దుస్తుల తో వివిధ రకాల వేషాధారణలతో చిన్ని కృష్ణుల చిలిపి చేష్టలతో పండుగ వాతా వరణం నెలకొంది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ భరత్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు మన దేశ సాంస్కృతి సాంప్రదా యాలను పండుగల ప్రాముఖ్యతను తె లియజేయాలని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా వేడుకలను ని ర్వహించినట్లు తెలిపారు. ముఖ్యంగా కృష్ణాష్టమి సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు, ఉట్టి కొట్టే కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కార్యక్ర మంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిగిలో...

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా పరిగి పట్టణంలో నిర్వహించిన శో భాయాత్రలో, వేణుగోపాలస్వామి ఆలయం వద్ద నిర్వహించిన పూజా కార్యక్రమంలో పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, మాజీ మార్కెట్ చైర్మన్ సురేందర్, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమా ర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, కౌన్సిలర్ కృష్ణ, హరికృష్ణ, ఆకారపు రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొ న్నారు.

కృష్ణాష్టమి వేడుకల్లో కూన శ్రీశైలంగౌడ్

మేడ్చల్, ఆగస్టు 26 (ప్రజాస్వరం) : నిజాంపేట్, శ్రీనివాస్‌నగర్ కాలనీలోని అయ్యప్ప స్వామి ఆలయంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆ గోపాలుని అశీసులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, సీనియర్ నాయకురాలు శోభారాణి, కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మారెడ్డి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరా తదితరులు పాల్గొన్నారు.